# రెవరి

శ్రీ కం.
శ్రీనివాసరామానుజాచారి బి.ఏ.

కష్టజీవిఅయితేమటుకు అతనిదీ మానవ హృదయమేగా! అందుకే ఆ వొళ్ళు జలదరింపజేసే మాఘమాసపుచలిలో, నున్నని పాలవెన్నెల్లో, ఇంటిదగ్గరి ప్రియురాలివంటరి తనం—ఆమెభావాలు, తలపు కొచ్చాయి కాబోలు—పాడుతున్నాడు, 'అదరా నీ గుండెలదరా మధురా వెన్నెలరేయి నిదురాకు రమ్మనంటివిగదరా' అని. రెండో ఆట సినీమాకు దొరకనేలేదు, ఒంటిగంట బండికన్నా కిరాయి దొరుకుతుందేమోనని, జట్కా పరిగెత్తిస్తూ. అలాంటప్పుడు ప్రియురాలి కౌగిలికోసం ఆశపడితే పొద్దున్నే అన్నమో!

తిండికీ మరో ఇతరసౌఖ్యానికీ పోటీ వచ్చినప్పుడు పాడుకూడేజయిస్తుంది. జయించాలికూడాను—అందరూ అన్నగతప్రాణులు గనక.

అందుకేగా ఆలేతబుగ్గమీద చెంపకాయ కొట్టేను. మానవత్వాన్ని పరిత్యజించి, "మేష్టారూ! ఇలా అయితే లాభంలేదు. అమ్మాయికి మీదగ్గర బొత్తిగా భయం ఉండటంలేదు. మీరు గట్టిగాకొట్టాలి" అని ఆమె తండ్రి ఆజ్ఞాపించటం ఇది అయిదోసారి. అమ్మాయికి తొమ్మిదోఎక్కం రాలేదు. ఆ యీడున తండ్రికి వచ్చుంటుందా! నాకు మటుకు—సందేహమే. కన్నతండ్రికి లేని ప్రేమ న్యాయానికి జీతం తీసుకుని రోజుకు గంటసేపు చదువుచెప్పిపోయే నా కుంటుందంటే ఎవరు నమ్ముతారు! అయినాగానీ కొట్టాలంటే చేతులురావు. కాని జీవనం. చదువా కొట్టకండానే వచ్చేట్టుచెయ్యగలననే ధీమాఉంది. అయితేనేం! భయం ఉండాలిటగా మరి! రోజుకి బేడయెనిమిది దమ్మిడీలు వదులుకోగలనా కరువురోజుల్లో.

చెంపకాయ వెయ్యటానికి చెయ్యెత్తుతూంటే, తిరస్కరించిన ఆడదాన్ని వంటరిగా కనపడ్డప్పుడు అమాంతం బలాత్కారం చేస్తున్నట్టో, భాగం పంచనన్న పెంపుడు తండ్రిని ఖూనీ చెయ్యటానికి కత్తెత్తుతూ న్నట్టో ఉంది మనస్సు. చేశాను పాపపుపని.

"దుర్మార్గుడా! నీ పాపచిహ్నాలివిగో"—అని దూషిస్తూ నావేళ్ళముద్దర్లు ఆ లేత బంగారు బుగ్గలమీద మొదట ఎర్రగానూ తర్వాత నీలంగానూ నిలిచాయి.

"రేపటినించీ సరిగా చదువుతావా?" అన్నాను, 'పీధరుగుమీద నుంచోవుకద రేపటినించీ, అని ముసలిభర్త తన రెండవ సంబంధపు భార్య నన్నంతరాక్షసంగా.

ఎక్కెక్కి వస్తూన్న ఏడుపు మింగుతూ ఆలాగే అన్నట్టుగా తల ఊపింది గుటకలేసి ఆ అమ్మాయి.

"ఊరికే తల ఊపటంకాదు. "ఊ అను" అంటూ పేపరు చేత్తో పుచ్చుకునివచ్చారు తండ్రిగారు. వెంటనే చొక్కా అంచులతో కళ్ళు అద్దుకుంటూ, "ఊ" అంది.

'ఉ' అనటం నీతికి విరుద్ధం, పోనీ "ఉహూ" అంటానికన్నా భయం వెయ్యటానికి కారణం జీవనమేగా!—రా....తన హృదయాన్ని అలా స్పష్టంగా అందిస్తూంటే గుడ్లొప్పజెప్పి అచేతన పదార్థంలాగా ఊరుకున్నాను, నన్నే లింగంలో చేర్చిందో!

రాతకి FulFstop పుల్‌స్టాప్‌తో ఎంత అవసరముందో, సంభాషణలో "ఉ"కి అంత ప్రాధాన్యతఉంది. మీరు గనుక 'ఉ' అంటే అంతా అయిపోయినట్టే అని చాలామంది అనటం వింటూఉంటాం తరుచు.

ఒక యౌవని 'ఉ'—తపిస్తూన్న ఒక ప్రేమాభిలాషికి తపనచల్లార్చే చల్లనిషాంపూ. తన్నేపిలుస్తున్నారని అప్పుడప్పుడే గ్రహించగలుగుతూన్న తొలిపసిబిడ్డ 'ఉ' వాళ్ళఅమ్మకీ నాన్నకీ పాలకోవానో, గులాబ్జామో! ఒక రాక్షసహృదయుడి "ఉ" ఒకజాతికో, లేక దేశానికో అరిష్టసూచి.

పరధ్యానంగా, ఉంది గాబోలు, నేను చెపుతూన్నమాటకి, "ఉ" అనలేదు ప్రిన్సెస్—మరి "ఉ" అను అన్నాను.

"నన్ను 'ఉ' అనిపించండి చూదాం పందెం అంది నవ్వుతూ.

సరే ఎత్తుకున్నాను "అనగా, అనగా"

'చెప్పండి' అని జవాబు. సాగలేదు ఎత్తు.

"మరీ...." అని ఆగేను.

"మరీలేదు గిరీలేదు చెపుదురూ" పైల్యూర్—

"ఒక రాజకుమార్తెట. వింటున్నావా!"

"ఆ" లాభంలేదు,

'నిన్నేమనిపించాలి.' అన్నాను.

"అబ్బా, అలా అడిగి అనిపించడమా, ఎంతాశా" అంది హోప్‌లెస్,

మళ్ళా ఆలోచించి, "పోనీలే ఆ గొడవ వదిలేసెయ్యి, పోతన వచ్చింది. వెళ్దామా"

"మీరు ఓడినట్టేనా" అందావిడ.

'నాకా పరాజయం' అనుకున్నాను. అహల్యకోసం బయల్దేరిన ఇంద్రుడు త్రోవలో ఎడమకన్నదిరితే నాటకం స్వగతంలో అనుకున్నట్టు.

ఆఖరుట్రయల్—"మళ్ళా అదేగొడవా! మొన్న బెజవాడలో ఒకస్నేహితుడితో మాట్లాడుతూ ప్లాటుఫారంమీద నుంచునుండగా, రైలు కదిలింది. "సామాను బండిలో పెట్టేనండీ అయ్యా కూలి యిప్పించరూ" అని కూలివాడు పక్కన నిలబడ్డాను. ఆ కంగారులో డబ్బులు వాడిచేతులో పడేసి గభాల్న రైల్లో ఎక్కబోతూంటే—

"ఊ" అంది ఆందోళనగా కనుబొమ్మలు పైకిలాగి, ప్రిన్సెస్.

'ఎవరు గెల్చారుచెప్పు. శ్రీ....గారితే నావిక్టరీ' అనేశాను మాంచి హుషారుగా.

"పోనీండిగాని ఎక్కబోతూంటే యేమయిందండీ?"—"ఏమయిందా – చెప్పనా.... తలుపుదగ్గర నిలబడివున్న ఒకావిడ మొఖం మీదికి నామొహం ఇలా........

"గొప్పే ఈ విద్యకేం—షష్టుమార్కొస్తుంది ప్రభువారికి" అంది ప్రిన్సెస్ మా చక్కని యోగ్యతాపత్రం!!!